# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 26 | జూలై | 2023 | పేజీలు : 7


**ఆగస్ట్ 5లోగా వేములవాడ ఎఫ్ఎస్టీపి ట్రయల్ రన్ పూర్తి చేయాలి**

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

7లో



# బిసిల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**బిజెపి, బిఆర్ఎస్‌లకు బలహీనవర్గాల సంక్షేమం పట్టదు**

**రాజ్యసభ మాజీ సభ్యులు హన్మంతరావు**



కరీంనగర్, జులై 25 (మనం న్యూస్): బిసిల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు వి.హన్మంతరావు స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలకు బడుగు, బలహీన వర్గాల సంక్షేమం ఏ మాత్రం పట్టదన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి ఐక్య వేదిక సదస్సు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా

మిగతా 2లో..



# నీట మునిగిన వరి నాట్లు..

## ఆందోళనలో రైతన్నలు..

**వరద తాకిడికి కొట్టుకుపోయిన నారు**

చిగురుమామిడి, జులై 25 (మనం న్యూస్): గత నాలుగు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలతో వరద తాకిడికి మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు వేసిన నాట్లు నీట మునిగాయి. వరద ఉధృతికి పలు ప్రాంతాల్లో వరి నారు కొట్టుకుపోయింది. దీంతో రైతన్నల్లో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. వర్షాకాలం ప్రారంభమైన నుండి వర్షాలు లేక రైతులు విలవిలలాడిపోగా, ఆలస్యంగా కురిసిన వర్షాలతో రైతులు వరినాట్లను ప్రారంభించారు. అయితే గత నాలుగు రోజులుగా ఊహించని రీతిలో కురుస్తోన్న వర్షాల తాకిడికి వేసిన వరి నాట్లు నీటి పాలయ్యాయి. పొలాల్లో వరద నీరు చేరి చెరువులను తలపిస్తుండడంతో సాగు చేయడమెలా అనే ఆయోమయంలో అన్నదాతలు దిగులు చెందుతున్నారు. గత సీజన్‌లో చేతికి అందివచ్చిన పంటలను అకాల వర్షాలు తుడిచిపెట్టగా, ఇప్పుడు ఆలస్యంగా కురిసిన వర్షాలు పంటలను ఆరంభ దశలోనే నాశనం చేశాయని రైతన్నలు తలలు పట్టుకుంటున్నారు.

# బస్తీ దవాఖానాను తనిఖీ చేసిన కలెక్టర్

జగిత్యాల, జులై 25 (మనం న్యూస్): పట్టణంలోని తారక రామ బస్తీ దవాఖాన, గాంధీనగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద మహిళలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతీ మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు మహిళా వైద్యులచే సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని మహిళలు అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం కోసం ఆకు కూరలు, పప్పు దినుసులు, బెల్లం పట్టీలు వంటివి ప్రతిరోజూ తీసుకోవాలని అన్నారు. ప్రతీ మహిళా తప్పనిసరిగా రోజుకు 5 లీటర్ల శుద్ధమైన నీటినీ తాగాలని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండడం వలన కుటుంబంలోని ప్రతీ ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉంటారని, తద్వారా కుటుంబానికి సంబంధించిన సేవలు మహిళలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటినీ వేడి చేసి చల్లార్చి వడపోసిన నీటినీ తాగాలని అన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మహిళలకు సూచించారు. ఆసుపత్రుల్లో నీటి నిల్వలు ఉండకుండా శుభ్రంగా ఉంచుతూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు ముఖ్యంగా మహిళలకు ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద వైద్య సేవలతో పాటు మందులు అందించాలని అన్నారు. ఆసుపత్రులలో అవుట్ పేషెంట్ ల సంఖ్య పెంచడంతో పాటు, ఆరోగ్యంపై వారికి



మిగతా 2లో..

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, జులై 25 (మనం న్యూస్): గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన హౌజింగ్ బోర్డ్ కాలనీ, నాయిని చెరువు పరిసర ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్ శ్రీపతి నరేష్ , మరెపల్లి బిక్షపతిలతో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని హౌసింగ్ బోర్డ్ కాలనీలో భారీ వర్షాలకు వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బందితో డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ వాసులు కూడా తమ వంతు బాధ్యతగా తమ ఇళ్లల్లోని వ్యర్థాలను మున్సిపాలిటీ వారు అందించిన డబ్బాలలో తడి చెత్త పొడి చెత్తగా వేరు చేస్తూ పురపాలక సంఘ వాహనాలకు అందించాలన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య వాహనాలలో చెత్తను వేయకుండా తమ ఇష్టానుసారం డ్రైనేజీలలో ,నివేషణ పరిసర ప్రాంతాలలో వేయడం ద్వారా భారీ వర్షాలకు చెత్తాచెదారం కొట్టుకు వచ్చి మురుగు కాలువలు చెత్తతో నిండడం ద్వారా కాలనీలోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి నానా అవస్థలకు గురికావలసిన దుస్థితి ఎదురవుతుందన్నారు. కాలనీలలో నీరు నిలువ ఉండడం ద్వారా దోమలు వాటి సంతానోత్పత్తిని పెంపొందించుకొని వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉన్నందున ప్రజలందరూ తమ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు . ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించి వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన ప్రజలకు సూచించారు.





## ప్రజా మరుగుదొడ్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



మెట్‌పల్లి, జులై 25 (మనం న్యూస్): మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ప్రజా మరుగుదొడ్లను మంగళవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ఫినాయిల్, బ్లీచింగ్ పౌడర్ వాడాలని వాసన రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. టైల్స్ పై పేరుకుపోయిన చెత్తను యాసిడ్ ద్వారా తొలగించాలని తెలిపారు. విరిగిపోయిన నల్లాల స్థానంలో కొత్త నల్లాలు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచి ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్ లు పాల్గొన్నారు.

## కారును ఢీ కొట్టి కాలువలో పడ్డ ట్రాలీ ఆటో

### 20 మందికి కూలీలకు గాయాలు



హుజురాబాద్ రూరల్, జులై 25 (మనం న్యూస్): మండలంలోని రాంపూర్ గ్రామ శివారులో జూపాక రోడ్డు లోని స్కూల్ వద్ద వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో ట్రాలీ కారును ఓవర్‌టేక్ చేయబోయి ఢీకొట్టి పక్కనున్న కాలువలో బోల్తా పడింది, ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తోన్న 20 మంది వ్యవసాయ కూలీలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనలో అరుణ, వనిత అనే ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు కాగా, వారిని వరంగల్‌లోని ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ కూలీలందరూ గొల్లపల్లి గ్రామానికి చెందినవారు. రాంపూర్ లో నాట్ల పని పూర్తి చేసుకొని ధర్మరాజు పల్లి కి వెళ్తున్న సందర్భంగా ఈ సంఘటన జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సదానందం జన్మదిన వేడుకలు



చిగురుమామిడి, జులై 25 (మనం న్యూస్): మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మల్లం సదానందం పుట్టిన రోజు వేడుకలను చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, వేల్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

మొదటి పేజీ తరువాయి..

మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డితో కలిసి విహెచ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ చెన్నా రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగిందని, ఇప్పటి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లాంటి వారిని ఎప్పటికీ చూడలేదన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి కెసిఆర్ బిసిల గురించి ఎందుకు పెదవి విప్పడం లేదన్నారు. సోనియా గాంధీ రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించారే తప్ప, పదవుల గురించి ఆలోచించలేదని గుర్తు చేశారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలోనే న్యాయం జరిగిందని, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మల్లిఖార్జునఖర్గేను ఏఐసీసీ అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల వారిని ఎస్సీ ఎస్టీలను అధ్యక్షులుగా నిర్మించే దమ్ము ఇతర పార్టీలకు ఉందా..? అని ప్రశ్నించారు. తాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాడినైతే ఎప్పుడో ముఖ్యమంత్రి అయ్యేవాన్నని వ్యాఖ్యానించారు. బిసి డిక్లరేషన్ చేసింది కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో ఏ పార్టీ అయినా బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల ఓట్ల ద్వారానే గెలుస్తున్నాయని కానీ బిసిలను ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. కెసిఆర్ తెలంగాణ పైసలు బీహార్, పంజాబ్ రాష్ట్రాల్లో పంచుతున్నారని ఇక్కడి రైతులు మాత్రం కెసిఆర్ కళ్లకు కనపడడం లేదని విహెచ్ వ్యాఖ్యానించారు. బిసి నాయకుడైన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కనుమరుగై రాహుల్ గాంధీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో బిసిలకు మూడు అసెంబ్లీ స్థానాల్లో సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ 60 శాతం ఉన్న బలహీన వర్గాల వారికి సముచిత స్థానం కల్పించాలని ప్రతి పార్లమెంటు నియోజకవర్గం లో రెండు సీట్లు బలహీన వర్గాలకు కేటాయించాలని పీఏసీ కమిటీలో నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రణాళిక కమిటీలో బలహీన వర్గాల వారికి ప్రాధాన్యత లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిసిలకు లక్ష రూపాయల రుణం ఇస్తామని బిసిలను మభ్యపెడుతున్న కెసిఆర్ క్యాబినెట్లో 18 మంది మంత్రులు, స్పీకర్, శాసనమండలి స్పీకర్ తో కలిపి మొత్తం 20 మంది ఉంటే అందులో ముగ్గురే బలహీన వర్గాలకు సంబంధించిన మంత్రులు ఉన్నారని పేర్కొన్నారు. బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తున్నది చేసింది వి హనుమంతరావు అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ బలహీన వర్గాల వారికి న్యాయం జరిగిందంటే అది కాంగ్రెస్ పార్టీలోనే అని, పొన్నం ప్రభాకర్‌కు ఎన్ఎస్‌యుఐ, మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా, పార్లమెంటు సభ్యులుగా అవకాశం ఇచ్చిందని, ఆయనకు మళ్లీ అవకాశం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు చెందిన వారిని పిసిసి అధ్యక్షులుగా ఎంతో మందికి అవకాశం కల్పించిందని ఇది వేరే పార్టీల వల్ల అవుతుందా అని ప్రశ్నించారు. బిజెపికి బిసిల పట్ల చిన్నచూపని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న సంజయ్ ను తీసి కిషన్ రెడ్డికి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్కాన్ సింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈర్ల కొమురయ్య, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్, ఘంటా రాములు, సిరాజు హుస్సేన్, చర్ల పద్మ, ఎండి.తాజ్, శ్రావణ్ నాయక్, అబ్దుల్ రహమాన్, మడుపుమోహన్, నాగం కుమార్, సాగరం వెంకటస్వామి, ఉరుమెట్ల రాజలింగం, కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కంకణాల అనిల్ కుమార్, గుప్తా సిరిపురం నాగప్రసాద్, ఇమ్రాన్, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాను తనిఖీ చేసిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి..

వివరించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, డిప్యూటి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ జైపాల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ చైతన్య రాణి, జగిత్యాల గ్రామీణ మండల తహసీల్దార్ నవీన్, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో 30 పడకల ఆస్పత్రికి నిధుల మంజూరు

## రూ.9 కోట్లు మంజూరయ్యాయి: ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



ఇల్లంతకుంట, జులై 25 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో 30 పకడల ఆసుపత్రి ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వెల్లడించారు. మంత్రి కెటిఆర్ జన్మదినం సందర్భంగా జీవో విడుదల కావడం ఆయన గిఫ్ట్‌గా భావిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పిహెచ్‌సిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్, కెటిఆర్,హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముప్పై పడకల ఆస్పత్రి ఏర్పాటు తో కొద్ది రోజుల్లో ఇల్లంతకుంట ప్రజల ఇబ్బందులు తీరనున్నాయన్నారు. ఈ ఆస్పత్రి ఏర్పాటు తమ వల్లే అయిందని ప్రతిపక్షాలు జబ్బలు చరుచుకుంటుండడం హాస్యాస్పదమన్నారు. సిద్దిపేట నుండి ఇల్లంతకుంట మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు పనులు మొదలైనట్లు ఆయన తెలిపారు. మండలంలో ఇప్పటికే మిడ్ మానేరు, అన్నపూర్ణ ప్రాజెక్ట్ లు పూర్తి అయి ఇల్లంతకుంట మండలం కళకళలాడుతుందని రైతులు ఆనందంతో ఉన్నారన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రామకృష్ణాపూర్, జులై 25 (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు వర్షాకాలం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ ఒక ప్రకటనలో సూచించారు. పట్టణంలోని అపార్ట్మెంట్లు, కమర్షియల్ బిల్డింగ్ లలో నివసించే ప్రజలుసెల్లార్లలోని కరెంట్ మీటర్లు, వైర్లు గ్రౌండ్ ఫ్లోర్ లేదా మొదటి ఫ్లోర్ లోకి మార్చుకోవాలని తెలిపారు. ముందు జాగ్రత్తగా వాటర్ మోటార్ ను అందుబాటులో ఉంచుకుని, సెల్లార్ లో నిండిన నీటిని బయటకు పంపాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలు,శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిం చే వారు సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళాలని సూ చించారు. మున్సిపాలిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం ప్రజల సౌకర్యార్థం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అవసరమున్న ప్రజలు 83099 60731, 98483 84948, 99599 04450 నెంబర్లలో సంప్రదించి పునరావాస కేంద్రానికి వెళ్ళాలని తెలిపారు. పట్టణంలోని మాంసం, చికెన్, చేపల అమ్మకం దారులు ఈగలు, దోమలు వాలకుండా దోమ తెరలు వాడాలని, షాపులను పినాయిల్, డెట్టాల్ తో శుభ్రపరచాలని ఆదేశించారు. లేనిపక్షంలో మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



శంకరపట్నం, జులై 25 (మనం న్యూస్): మణిపూర్ ఘటన నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ మాట్లాడుతూ మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారం, హత్యలు జరిగినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, కిన్నెర మల్లక్క, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,బ్రాహ్మణపల్లి యుగేందర్, సిపిఐ నాయకులు కన్నం సదానందం, తడవేణి రవి, పిట్టల తిరుపతి, మేకల రవి జూల లక్ష్మయ్య, దోమిటి వెంకట స్వామి, బొజ్జ ఐలయ్య, సారయ్య, కొమురయ్య, అంజలి, లక్ష్మి, కొంకట స్వరూప, ఐలవ్వ, కానుకం రాజవ్వ, శెంకర్, నారాయణ, మేకల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కెసిఆర్, కొప్పుల చిత్రపటాలకు పాలాభిషేకం



వెల్గటూర్, జులై 25 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ ఏలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడాన్ని హర్షిస్తూ ఎండ పల్లి మండల వీఆర్ఏ ల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ ఎం.ఉదయ్ కుమార్, ఆర్ ఐ వి.కరుణాకర్ లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వీ ఆర్ ఏ లను క్రమబద్ధీకరణ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ ల సంఘం అధ్యక్షుడు ఉరిమెట్లసత్తయ్య,ఉపాధ్యక్షులు గోనె లలిత,ప్రధాన కార్యదర్శి జువ్వ శ్రీనివాస్,కోశాధికారి మద్దెల మల్లేశం,ప్రచార కార్యదర్శి, గంధం ప్రసాద్,బెత్తపు రాయలింగు,బడికెల సుమలత, సామల స్వప్న,జువ్వ లక్ష్మణ్,లింగంపల్లి మహేష్,బెత్తపు ఆనసూర్య,బోయిని రాయలింగు,గుమ్మడి నవీన్,పంగ చంద్రయ్య,దేవి కనకయ్య,రసూల్ బీ,దసండ్ల వరలక్ష్మి,అల్క నారాయణ,అల్క రాజయ్య, అలీమాబి, సొన్నెల స్వాతి,గంధం శ్రీధర్, ఇనిగుర్తి లావణ్య,దొనిపెల్లి లచ్చయ్య, చొప్పదండి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశం



తిమ్మాపూర్, జులై 25 (మనం న్యూస్)ః మండలంలోని పోరండ్ల గ్రామ స్థాయి బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగాముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ గ్రామ ఇంచార్జి, సింగిల్ విండో చెర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సింగిరెడ్డి స్వామి రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్య క్షులు అశోద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కిన్నెర సతీష్, నాయకులు రెడ్డి తిరుపతి రెడ్డి, ముస్కు మోహన్ రెడ్డి, రాములు, వెంకటేష్, భూమయ్య, వీరయ్య కుమార్, సంపత్ తో పాటు పార్టీ శ్రేణులు, కార్యక ర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బెంద్రం చిత్రపటానికి పాలాభిషేకం



ఇల్లంతకుంట, జులై 25 (మనం న్యూస్)ః యువజన సంఘాల నాయకులు బెంద్రం తిరుపతిరెడ్డి చేపట్టిన అలుపెరుగని పోరాటాల కారణంగానే ఇల్లంతకుంట మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటవుతోందని పేర్కొంటూ మండల యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లంతకుంటలో తిరుపతిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు పేల్చి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముప్పయి పడకల ఆస్పత్రి కోసం గత ఐదేళ్లుగా తిరుపతిరెడ్డి చేపట్టిన ఉద్యమాల కారణంగానే ప్రభుత్వం దిగివచ్చి ఆస్పత్రి ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బొల్లారం ప్రసన్న, గజ్జల శ్రీనివాస్, బత్తిని స్వామి, బోయిని రంజిత్, దండవేని రజినీకాంత్, కర్ల లక్ష్మణ్, జనగం రాజు, సందానవేని శేఖర్, పయ్యావుల నవీన్, శనిగరం అభిషేక్, మెరుగు నవీన్, జెట్టి భానుప్రకాష్, కోమటిరెడ్డి అనిల్ , కేశవేని భూమేష్, అంతటి వేణు, కర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జితేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, జులై 25 (మనం న్యూస్)ః మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుకొండ జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని, కేక్ కట్ చేసి, ఆయను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు సాయిల్ల కొమురయ్య, మల్లాపూర్ ఉప-సర్పంచ్ పరశురామ్ గౌడ్, నుస్తులపుర్ ఉప-సర్పంచ్ బేతి శ్రీనివాస రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాట్ల తిరుపతి, నోముల రాజేష్ గౌడ్, వంతడుపుల సంప త్, పెట్టెం రమేష్, గుర్రం జగదీష్, గుంటీ వెంకటేష్, బూడిద కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల బిసి విద్యార్థి సంఘం నూతన కమిటీ



సిరిసిల్ల టౌన్ మనం న్యూస్: బిసి విద్యార్థి సంఘం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని సంఘం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ అధ్యక్షుడిగా చిట్టబోయిన రాకేష్, ప్రధాన కార్యదర్శిగా గోరు రాకేష్, ఉపాధ్యక్షులుగా ముందుగుల లక్ష్మణ్, కార్యదర్శులుగా బత్తుల రేవంత్, కొంచెం సంజీవ్, కార్యవర్గ సభ్యులుగా శంకర్, స్వామి లను నియమించారు. ఈ కార్యక్రమంలో సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు రుద్రవీణ సుజిత్ కుమార్, నాయకులు రామ్ చరణ్, హరికృష్ణ, అబ్దుల్ ఖాసీం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షౌర వృత్తిపై రక్షణ చట్టం తేవాలని..

# నాయీబ్రాహ్మణుల ధర్నా



కరీంనగర్ కలెక్టరేట్, జులై 25 (మనం న్యూస్)ః నాయిబ్రాహ్మణుల క్షౌర వృత్తిపై ప్రభుత్వం రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంపాల నర్సయ్య, సింగిరాల వెంకటస్వామిల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు నాయిబ్రాహ్మణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు చేసుకునే క్షౌరవృత్తి సనాతన ఆచారంగా కొన్ని వందల సంవత్సరాల నుండి పారంపర్యంగా వస్తోందన్నారు. ఇప్పుడు కొన్ని కార్పొరేట్ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా ఈ వృత్తిలోకి చొరబడి క్షౌరవృత్తిని దోపిడి చేస్తున్నాయన్నారు. గ్రామాల నుండి పట్టణాల వరకు నాయీబ్రాహ్మణుడు తన కులవృత్తి ద్వారా ఈ సమాజానికి సేవ చేస్తున్నాడని, నాయీబ్రాహ్మణ కులవృత్తిని కేవలం నాయీబ్రాహ్మణులే నిర్వహించుకునే హక్కు ఉండే విధంగా ఒక ప్రత్యేకమైన జీవోను జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఇతర జిల్లాలకు విస్తరించి రాష్ట్రవ్యాప్తంగా నాయీబ్రాహ్మణులను ఏకం చేసి క్షౌరవృత్తి పైన పేటెంట్ హక్కు తోపాటు ప్రభుత్వ పెద్దలు ఇదివరకే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన సమస్యలను పరిష్కరించేంతవరకు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరాటాలు సాగించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గర్శకుర్తి శంకర్, శ్రీరాముల బాలసురేందర్, జంపాల శంకర్, శ్రీరాముల రమేష్, ముత్యాల లక్ష్మణ్, నడిగొట్టు కుమార్, అందుర్తి గంగాధర్, శ్రీరాముల ముని, సమ్మెట లక్ష్మణ్, గర్శకుర్తి రాజశేఖర్, కొత్వాల అశోక్, శ్రీరాముల నరహరి, కళ్యాణం శ్రీనివాస్, మందపెల్లి అంజయ్య, గర్శకుర్తి విద్యాసాగర్, స్వయంకృషి గడ్డం విరేందర్, రాసమల్ల కిషన్, కడారి శంకర్, శావనపల్లి రాజు, గడ్డం అంజన్న, ముల్లంకుల కనకయ్య, గుంజపడుగు మహేందర్, మండలాల అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, చెరుకు రమేష్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని వామపక్షాల ఆధ్వర్యంలో

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం




జమ్మికుంట, జులై 25 (మనం న్యూస్)ః మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ సిపిఎం, సిపిఐలు సంయుక్తంగా మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా మణిపూర్ నిందితులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సురేందర్ రెడ్డి లు మాట్లాడుతూ దేశంలో సభ్య సమాజం తలదించుకునే విధంగా మణిపూర్లో ముగ్గురు మహిళలను వివస్త్రలను చేసి అతి కిరాతకంగా అత్యాచారాలు చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని మతోన్మాద శక్తులు దేశంలో రెచ్చి పోతున్నాయని అన్నారు. గత 75 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో హింసలు చెలరేగుతున్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏ మాత్రం అట్టి ముట్టనట్టు వ్యవహరించడం వల్లనే ఈ హింస ఖండా కొనసాగుతుందన్నారు .మణిపూర్ రాష్ట్రంలో జాతుల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ అక్కడున్నటువంటి ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అంటగట్టడంలో భాగంగానే ఈ హింస చెలరేగిందని వారు విమర్శించారు. వెంటనే మణిపూర్ సిఎం బీరన్ సింగ్ తన పదవికి రాజీనామా చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్ సంఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో ప్రకటన చేసే వరకు ఆందోళన , పోరాటాలను కొనసాగిస్తామని భవిష్యత్తులో మహిళలపై ఎలాంటి ఆకృత్యాలు జరగకుండా సంఘటిత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి శీలం అశోక్ జోన్ కమిటీ సభ్యులు చెల్పూరి రాములు దండిగారి సతీష్ సిపిఐ నాయకులు డి రామ్మూర్తి ఎల్ విష్ణు ఓదెలు మల్లయ్య. సిపిఎం నాయకులు రావుల ఓదెలు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పాలిటెక్నిక్ కో-ఎడ్యుకేషన్

## కళాశాల ఏర్పాటు చేయాలి

### బిసి సంక్షేమ సంఘం

కరీంనగర్, జులై 25 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కేంద్రంలో కో-ఎడ్యుకేషన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలో సిరిసిల్ల లో మాత్రమే కోడ్యుకేషన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కలదని అలాగే జిల్లా కేంద్రంలో మహిళ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉన్నదని దీనిలో 40 శాతం ఎస్సీ లకు కేటాయించారని తెలిపారు.జిల్లా కేంద్రంలో కో-ఎడ్యుకేషన్ పాలిటెక్నిక్ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే బిసి బాలికలు, ఇతర బాలురు డిప్లొమా చేయాలంటే ప్రైవేట్ కళాశాలలే దిక్కని తెలిపారు.ప్రైవేట్ కళాశాలలో చదువాలంటే నిరుపేద విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు.అలాగే ప్రస్తుతం డిమాండ్ కల ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ , కంప్యూటర్ సైన్స్ కోర్స్ లతో కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులు ఈ కోర్సులు చదివి ఉపాధి పొందుతారని తెలిపారు. జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ఈ విషయమై చొరవ చూపి కళాశాల ఏర్పాటు చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల బిసి విద్యార్థి సంఘం నూతన కమిటీ



సిరిసిల్ల టౌన్ మనం న్యూస్: బిసి విద్యార్థి సంఘం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని సంఘం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ అధ్యక్షుడిగా చిట్టబోయిన రాకేష్, ప్రధాన కార్యదర్శిగా గోరు రాకేష్, ఉపాధ్యక్షులుగా ముందుగుల లక్ష్మణ్, కార్యదర్శులుగా బత్తుల రేవంత్, కొంచెం సంజీవ్, కార్యవర్గ సభ్యులుగా శంకర్, స్వామి లను నియమించారు. ఈ కార్యక్రమంలో సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు రుద్రవీణ సుజిత్ కుమార్, నాయకులు రామ్ చరణ్, హరికృష్ణ, అబ్దుల్ ఖాసీం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, కొప్పుల చిత్రపటాలకు పాలాభిషేకం



వెల్గటూర్, జులై 25 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడాన్ని హర్షిస్తూ ఎండపల్లి మండల వీఆర్ఏ ల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ ఎం.ఉదయ్ కుమార్, ఆర్ ఐ వి.కరుణాకర్ లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వీ ఆర్ ఏ లను క్రమబద్ధీకరణ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ ల సంఘం అధ్యక్షుడు ఉరి మెట్లసత్తయ్య,ఉపాధ్యక్షులు గోనె లలిత,ప్రధాన కార్యదర్శి జువ్వ శ్రీనివాస్,కోశాధికారి మద్దెల మల్లేశం,ప్రచార కార్యదర్శి,గంధం ప్రసాద్, బెత్తపు రాయలింగు,బడికెల సుమలత,సామల స్వప్న,జువ్వ లక్ష్మణ్, లింగంపల్లి మహేష్,బెత్తపు ఆనసూర్య,బోయిని రాయలింగు,గుమ్మడి నవీన్,పంగ చంద్రయ్య,దేవి కనకయ్య,రసూల్ బీ,దసండ్ల వరలక్ష్మి,అల్క నారాయణ,అల్క రాజయ్య, అలీమాబి, సొన్నెల స్వాతి,గంధం శ్రీధర్, ఇనిగుర్తి లావణ్య,దొనిపెల్లి లచ్చయ్య, చొప్పదండి లక్ష్మి పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్‌లపై అవగాహన



రామగిరి,జూలై 25 మనం న్యూస్ ః రామగిరి మండలం రత్నాపూర్,బేగంపేట గ్రామంలో మంగళవారం ఓటు వేయడంపై వ్యవసాయాధికారి గుడికందుల అరవింద్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈవీఎం,వీవీ ప్యాట్‌లపై ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,బుర్ర పద్మ శంకర్,ఉపాధ్యాయులు గోపు రవీందర్‌రెడ్డి,విఆర్ఏ కొవ్వూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

## మండల స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్

రామగిరి,జూలై 25 మనం న్యూస్ : సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్,పెద్దపల్లి జిల్లా మైనింగ్ ఏడీ రావు రి సాయినాథ్ అన్నారు. మంగళవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ ఇనుముల రమేష్,ఎంపిఓ కాటం భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. వర్షాల మూలంగా డెంగ్యూ,మలేరియా ఇతర వ్యాధులు ప్రబలుతయన్నారు. ముఖ్యంగా ఇంటి చుట్టూ మీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. ఖాళీ డబ్బాలు, కుండలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని కోరారు. కూలర్లలో నీటిని బయటకు పారవేయాలని సూచించారు. కాసి వడపోసిన నీరు త్రాగాలన్నారు. రోడ్లమీద ఈగలు,దోమలు వాలిన ఆహారం తీసుకోవద్దని కోరారు.పలు గృహాలను తనిఖీ చేసి డబ్బాలలో నీరు నిలువ ఉండగా పారబోసారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రయ్య, ఎంఎల్‌హెచ్ పి కర్రావుల నవ్య,ఏఎన్ఎం మన్నాల రాణి,ఆశ వర్కర్లు మెడ స్వరూప,పంజా శాంత,అంగూరి విజయలక్ష్మి,గడ్డం సునీతలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి



హుజురాబాద్ రూరల్, జులై 25 (మనం న్యూస్): గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపిడివో కార్యాలయం ఎదుట గత 20 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు అందించాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ 19,000 వేల రూపాయలు వేతనంగా చెల్లించాలని, ఆ లోపు స్వీపర్లకు జీవో నెంబర్. 60 ప్రకారం 15,600 ఎలక్ట్రిషన్, పంపు ఆపరేటర్, కారోబార్, బిల్లు కలెక్టర్, డ్రైవర్లకు 19,500 రూపాయలు వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాపతిరావు, మహిపాల్, కిషోర్ గ్రామపంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు.

## గ్రామాలు సస్యశ్యామలం అయ్యేలా చూడాలి

### కార్యదర్శులు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

### అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



సుల్తానాబాద్, జూలై 25 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలంలోని నారాయణపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన వైకుంఠ దామం చెత్త సేకరణ షెడ్లు నర్సరీలు పాఠశాలలను అలాగే జూనియర్ కార్యదర్శిల పనితీరును మంగళవారం అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇస్తుందని ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు చెత్త సేకరణ షెడ్లు నర్సరీలు ఏర్పాటు చేసి ప్రజల సైకర్యార్థం అందుబాటులోకి తీసుకువచ్చాయని,గ్రామాలు సస్యశ్యామలం అయ్యేలా చూడాలని అన్నారు. కార్యదర్శులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని వర్షాకాలం దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మొలుగూరి వెంకటలక్ష్మి,అంజయ్యగౌడ్,చలుకుల బాపరెడ్డి, బండారి రమేష్‌లతో పాటు డిపిఓ డిఎఫ్ఓ ఎంపీడీవో శశికళ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కాల్వశ్రీరాంపూర్, జూలై 25 మనం న్యూస్ : కాల్వ శ్రీరాంపూర్ ప్రజలు వరదల పట్ల అప్రమ త్తం గా ఉండాలని ఎంపీపీ సంపత్ కుమార్ తహసీ ల్దార్ బిట్ల సుధా కర్ ప్రజలకు సూ చించారు .కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ ఖాన్‌పేట్,వెన్నంపల్లి గ్రామాల్లో తరచు కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వరదను వారు మంగళవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తతో ఉండి,జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న సమాచారం అందించాలని సూచించారు. వీరి వెంట సర్పంచ్ దోమటి శ్రీనివాస్,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలపై డైరెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



రామగిరి,జూలై 25 మనం న్యూస్ : అన్ని ఏరియాలో జిఎంలతో మంగళవారం డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కే శ్రీనివాస్,అడ్వైజర్ మైనింగ్ డి ఎన్ ప్రసాద్,ఈడికోల్ మూమెంట్ జె.ఆల్విన్,జిఎం సిడిఎన్ ఎం.సురేష్,జిఎం మార్కెటింగ్ కే.సూర్యనారాయణ బొగ్గు ఉత్పతిత,ఓబి(మట్టి వెలికితీత),వర్షాకాలం తీసుకోవలసిన జాగ్రత్తలు, భారీ వర్షాల కారణంగా ఉత్పత్తికి అంతరాయం మొదలగు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపిఏ ఏరియాకు సంబంధించిన వివరాలను ఏపిఏ జిఎం కె.వెంకటేశ్వర్లు,ఆర్జీ-3 ఏరియా వివరాలను ఆర్జీ-3 ఏరియా ఇన్చార్జి జిఎం ఎన్.రాధాకృష్ణ తెలియపరిచారు. ఉన్నత అధికారులు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి,ఓబి(మట్టి) తొలగింపు లక్ష్యాలు చాలావరకు తగ్గాయని,వర్షపు నీరును నిలవకుండా ఉపరితల గనుల్లో తగు జాగ్రత్త చర్యలను చేపట్టాలని,ఉత్పత్తి లక్ష్యాలను పెంచే విధంగా తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని,బొగ్గు రవాణాకు అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టాలని నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఈ డి డిజిఎం కే.చంద్రశేఖర్,సిహెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వరరావు,మేనేజర్ ఓసి-1 ఉదయ్ హరిజన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

రామగిరి,జూలై 25 మనం న్యూస్ : రామగిరి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు నేటికి 20 రోజలుగా చేస్తున్న సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇన్చార్జీ జనగామ రవికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మొట్టమొదటిసారిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు ప్రకటించడంతోపాటు బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని చెప్పడం జరిగిందని వారు అన్నారు.సఫాయి కార్మికులు అందరికంటే ముందేలేచి గ్రామాన్ని శుభ్రపరము చేసేటి కార్మికులు సమ్మె చేసేటువంటి పరిస్థితి వచ్చిందంటే దానికి కారణం ఈ తెలంగాణ ప్రభుత్వము మాత్రమే అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల ప్రధానమైన 14 డిమాండ్ల న్యాయమైనవేనని వాటిని వెంటనే ప్రభుత్వం పరిశీలించి అమలు చేయాలనీ వారు డిమాండ్ చేసారు.జీవో నెంబర్ 51 రద్దు చేసి జీవో నంబరు 60 ప్రకారం వేతనాలు 19000 చెల్లించాలన్నారు. కార్మికులందరిని పర్మనెంట్ చేయడంతో పాటు కారో బర్లుగా బిల్ కలెక్టర్లుగా ఉన్న వారందరినీ సహాయ కార్యదర్శిగా గుర్తించాలి.కార్మికుల సిబ్బంది ఏదైనా పరిస్థితిలో మరణిస్తే 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించి కుటుంబములో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కరీంనగర్ జోనల్ మహిళ కన్వీనర్ కుమ్మరి సవిత,పెద్దపల్లి జిల్లా



సంఘటన మంత్రి నక్క తిరుపతి,బీఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్,మంథని నియోజకవర్గ కోశాధికారి పులిపాక బొంద్యాలు,బివిఎఫ్ మంథని నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాజేష్,కల్వచర్ల సెక్టార్ అధ్యక్షులు బొంకురి అజయ్,జల్లరం సెక్టార్ అధ్యక్షులు రేణుకుంట్ల మల్లేష్,బూత అధ్యక్షులు అసం బానయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరప్రసాద్‌ను పరామర్శించిన రసమయి



తిమ్మాపూర్, జులై 25 (మనం న్యూస్)ః మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి, ఎమ్మెల్యే పర్సనల్ సెక్రెటరీ వరప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ మంగళవారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భం గా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## కుల సంఘ భవనానికి ప్రొసీడింగ్ అందజేత



రామడుగు, జులై 25 (మనం న్యూస్)ః రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన నేతకాని కుల సంఘ భవనం మిగులు పనులకు 4 లక్షల రూపాయల నిధుల ప్రొసీడింగ్ పత్రాన్ని సంఘ సభ్యులకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుల సంఘాల అభ్యున్నతికి కెసిఆర్ పాటుపడుతున్నారన్నారు.

## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



హుజురాబాద్ రూరల్, జులై 25 (మనం న్యూస్)ః మణిపూర్ ఘటనలపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా సిపిఎం హుజురాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి, హుజురాబాద్ జోన్ కమిటీ కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతోన్న దారుణ సంఘటనలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలపై అత్యంత దారుణాలు జరుగుతున్నప్పటికీ ప్రధాని, హోంశాఖ మంత్రులు పెదవి విప్పకపోవడం దారుణమన్నారు. తక్షణమే మహిళలను అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు అల్లర్లను అదుపు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్, కదిరె రమేష్, పిట్టల తిరుపతి, యండి అజ్జు, తూముల కుమార్, బి రమాపతిరావు, మ్యాకం మహిపాల్, అడెపు అరవింద్, గుగిళ్ళ రాములు, తునికి అభిలాష తదితరులు పాల్గొన్నారు.

### ఓసిపి-1 లో భద్రత సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా

# వరుస దొంగతనాలు

**- చోరికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి**

**- ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న**

రామగిరి, జూలై 25 మనం న్యూస్ ః డీజీఎం నిర్లక్ష్యం భద్రత సిబ్బంది వైఫల్యం మూలంగా ఓసిపి-1 స్టోర్స్‌లో సుమారు 15 లక్షల కేబుల్ చోరీ పూర్తి స్థాయిలో విచారణ జరిపి సంబంధిత అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం అర్జీ-3 ఓసిపి-1 స్టోర్లో కేబుల్ చోరీ గుర్తైందని గత జనవరి 13 వ తేదీన జరిగిన ఆయిల్ డ్రమ్ముల దొంగతనం మర్చిపోకముందే మరో దొంగతనం వెలుగు చూడడం జరిగిందని ప్రధానంగా దీనికి బాధ్యులుగా ఉన్నటువంటి డిజిఎం ఉదయ భాస్కర్ సరియైన విధులు నిర్వహించినట్లయితే ఇలా జరిగేది కాదని,గతంలో కూడా కాంట్రాక్టు కార్మికునికి పనులు అప్పజెప్పి ఆ కార్మికుని బలి చేయడం జరిగిందని,అదేవిధంగా నేటి దొంగతనంలో ప్రహరీ గోడ కూలిపోయినప్పటికీ ఒక కీ పాయింట్ అయినటువంటి స్టోర్ దాని కావాల్సిన మరమ్మతులు చేయించకపోవడం మూలంగా ఇది జరిగి ఉన్నదని,అదేవిధంగా స్టోర్లో గత ఎన్నోసార్లు జరుగుతున్న దొంగతనాలను కూడా వెలుగు చూశాయన్నారు. భద్రత సిబ్బంది మాస్టర్లు పడకుండా డ్యూటీ చేసి దొరికిపోవడం మాస్టర్లు పడ్డ భద్రత సిబ్బంది డ్యూటీలో నిర్లక్ష్యం ఉండడం వీటన్నింటి పరిశీలించినట్లయితే స్టోర్ బాధ్యత చూస్తున్నటువంటి అధికారి బాధ్యుడిగా భావించక తప్పదని నిర్లక్ష్య కారణంగానే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. వీళ్ళు రోజువారి స్టాక్ బుక్ వెరిఫికేషన్ అనేది కూడా చూడకుండానే సంతకాలు చేస్తున్నారనేది సమాచారం,కాబట్టి ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు పారదర్శకతతో విచారణ నిర్వహించి చోరీకి బాధ్యులను శాఖ పరమైన ఉండే విధంగా చూడాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కోరారు.



## టెక్నాలజీకి అనుగుణంగా పోలీసులు విధులు నిర్వహించాలి

### ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్, జులై 25 (మనం న్యూస్)ః మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా పోలీసులు విధులు నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం పోలీసు శాఖ నూతనంగా ఆవిష్కరించిన సిసిటిఎన్ఎస్ 2.0పై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు, టెక్‌టీమ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసిటిఎన్ఎస్ నూతనంగా లాంచ్ చేసిన 2.0 అత్యాధునిక టెక్నాలజీతో తయారు చేసినట్లు తెలిపారు. దీని సహాయంతో అధికారులు, సిబ్బంది పని భారం లేకుండా ఉత్సాహంగా విధులు నిర్వహించుకోవచ్చని తెలిపారు. సిసిటిఎన్ఎస్ 1.0 తో పోలిస్తే నూతన వర్షన్ 2.0 వినియోగం సులభంగా ఉంటుందన్నారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన అన్ని కేసుల వివరాలు ఇందులో అప్లోడ్ చేసి పెండింగ్ కేసులను పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీసు శాఖలో సాంకేతిక వ్యవస్థ కీలక భాగంగా ఉందని, ఎప్పటికపుడు వివరాలు ఆన్లైన్ లో సరైన విధంగా నమోదు చేస్తూ మరింత పటిష్టమైన వ్యవస్థ రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని, వర్టికల్ వారిగా విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది వారు చేసే విధులు సిసిటిఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0వర్క్ కు సంబంధించి టెక్ టీమ్ సిబ్బందిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు గైడ్ చేయాలని సూచించారు. అదేవిధంగా సియిఐఅర్ అప్లికేషన్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిఐ ఉపేందర్, ఐటీ కోర్ ఎస్ఐ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.





### కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న

## విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

రాజన్న సిరిసిల్ల, జులై 25 (మనం న్యూస్): తంగళ్ళపల్లి మండలంలోని మండేపల్లి డబుల్ బెడ్ రూం కెసిఅర్ కాలనీలో గత వేసవికాలంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజం, దుర్గా బాయి మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సునందలు మంగళవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు పలు అంశాలలో వారి నైపుణ్యాన్ని పరీక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలు నిరంతరం కృషి చేస్తూ ఉన్నత రంగాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత కేంద్రం మిషన్ కో-ఆర్డినేటర్ రోజా, జెండర్ స్పెషలిస్ట్ దేవిక తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 5లోగా వేములవాడ ఎఫ్ఎస్టీపి ట్రయల్ రన్ పూర్తి చేయాలి

## కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జులై 25 (మనం న్యూస్): వేములవాడ ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ట్రయల్ రన్‌ను ఆగస్ట్ 5వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్‌లను అదేశించారు. మంగళవారం సాయంత్రం సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదట వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ తిప్పాపూర్ వద్ద మూలవాగు బండ్ సుందరీకరణ పనులను 15 ఆగస్టు కల్లా పూర్తి చేయాలని ఇరిగేషన్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ ఆమోదం తీసుకొని జగిత్యాల కమాన్ జంక్షన్ పనులను ప్రారంభించాలని సూచించారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన 15 పాఠశాలల్లో చేపట్టిన పనుల్లో ఇప్పటికే 11 పూర్తి అయినందున మిగతా పనులను పెయింటింగ్ వర్క్ తో సహా జూలై 31 లోగా పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న గ్రంథాలయ పనులను సెప్టెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే వేములవాడ ఆలయం కు సంబంధించి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ధర్మగుండం అభివృద్ధి, మరమ్మత్తు, సుందరీకరణ పనులను దసరా లోగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న శివార్చన స్టేజ్ పనులను వేగిరం చేయాలన్నారు. బద్ది పోచమ్మ అభివృద్ధి కి సంబంధించి అగ్రిమెంట్ పనులు పూర్తి చేసుకుని పనులను వెంటనే ప్రారంభించాలని ఆలయ కార్యనిర్వాక అధికారి, కార్య నిర్వాహక ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంలో ఆలయం, ఆలయ ఆవరణలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 9 వేల మిషన్ భగీరథ కనెక్షన్లను ఇవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంతృప్తి వ్యక్తం చేశారు. గృహాలకు మిషన్ భగీరథ ద్వారా క్రమం తప్పకుండా ప్రతిరోజు త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని త్రాగునీటి ట్యాంకులను ప్రతి పది రోజులకు ఒకసారి క్లీనింగ్ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధిపై మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లతో సమీక్షించారు. ఈదుల చెరువు పరిధిలో మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా అక్రమ నిర్మాణ లను గుర్తించి వెంటనే తొలగించాలని చెప్పారు. అక్రమ నిర్మాణాల తొలగింపులో ఇండ్లను కోల్పోయిన పేదలకు సంబంధించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరుకు హామీవాలన్నారు. రెండవ బైపాస్ లో వాగులు, వర్షపు నీటి ప్రవాహాలను ఆక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలను చేపడితే వాటిని తొలగించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రగుడు పెద్ద చెరువుకు గేట్ల నిర్మాణం వీలుగా ప్రతిపాదన సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రగుడు జంక్షన్ అభివృద్ధి పనులతో పాటు మొదటి బైపాస్ ప్లాంటేషన్, లైటింగ్ పనులను కూడా ఏకకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్లాంటింగ్ కు అవసరమైన అవసరమైన మొక్కలను హెచ్ఎండిఏ సాధ్యమైనంత త్వరగా తెప్పించాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. శాంతినగర్, పెద్దూర్ లో అన్ని సదుపాయాల తో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సిద్ధం అయ్యేలా మానిటర్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును సెప్టెంబర్ 15 కల్లా పూర్తి చేయాలన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో 12 స్కూల్ లో చేపట్టిన మౌలిక సదుపాయాలు అభివృద్ధి పనుల ఫినిషింగ్ స్టేజిలో ఉన్నందున మిగతా పనులు పెయింటింగ్ తో సహా పూర్తి చేయాలన్నారు. అన్ని స్కూళ్లలో టాయిలెట్ పనులను పూర్తి చేయాలన్నారు. మోడల్ టౌన్ షిప్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు . 20 ఎకరాల లే అవుట్ లో లెవెలింగ్ జంగల్ క్లియరెన్స్ పనులు ఇప్పటికే పూర్తయినందున అంతర్గత రోడ్ల నిర్మాణం పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. హద్దురాళ్ళను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీవో , మున్సిపల్ కమిషనర్ మోడల్ టౌన్ షిప్ హద్దురాళ్ల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. టిఎస్బి పాస్ దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, పవన్ కుమార్, వేములవాడ ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, మున్సిపల్ కమీషనర్లు సమ్మయ్య, అన్వేష్, ఆలయ ఈఈ రాజేష్, ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, తహశీల్దార్లు విజయ్ కుమార్, రాజు, మున్సిపల్, ఇరిగేషన్, పంచాయితీ రాజ్ శాఖల డీఈ లు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**మంచిర్యాల జిల్లా:** మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్షెటిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

**ఆసిఫాబాద్ జిల్లా:** కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**నిర్మల్ జల్లా:** నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

**ఆదిలాబాద్ జల్లా:** అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:

సెల్ : 96666 99086, 83339 98076